# సత్యవతి కథలు వాస్తవ జీవిత దర్పణాలు

విజయవాడ కల్చరల్: పీ సత్యవతి కథలు వాస్తవ జీవిత దర్పణాలు అని కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు ప్రసేన్ అన్నారు. సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కథాసంధి కార్యక్రమంలో భాగంగా మొగల్రాజపురంలోని శిఖరా స్కూల్లో ఆదివారం సత్యవతితో ముఖాముఖి ఆమె సాహిత్య ప్రయాణం అంశంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ సత్యవతి తన చుట్టూ మహిళలపై జరుగుతున్న అన్యాయాలను తన వాదనను బలంగా వినిపించారు. చెప్పదలచుకున్న విషయాన్ని సూటిగా చెబుతారన్నారు.



కథాసంధి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రసేన్, వేదికమీద సత్యవతి

**'కుటుంబంనుంచే నా కథలకు ప్రేరణ'**

సత్యవతి మాట్లాడుతూ 'కుటుంబం నుంచే నా కథలకు ప్రేరణ కలిగింది' అని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అనేక సంఘటనలే నా కథలకు ప్రేరణ అన్నారు. ఆ సంఘటనలే ప్రేరణ కలిగించాయన్నారు. తన సాహిత్య జీవితానికి గ్రంథాలయాలు పునాదులన్నారు. తన కథలను పాఠకులు ఆదరించారన్నారు. ఆమె రాసిన కథలలోని పాత్రలను వాటి నేపథ్యం వినిపించారు. ప్రేక్షకులు అడిగిన ప్రశ్నలకు తన దైన రీతిలో సమాధనమిచ్చారు. కార్యక్రమంలో శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు, విద్యావేత్త బండ్ల మాధవరావు, యువ కవి అనిల్ డ్యానీ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఖాదర్‌మొహిద్దీన్‌తోపాటు నగరానికి చెందిన పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.